1. What is the minimum value assigned to adult literacy rate in the construction of Human Development Index ?
మానవ అభివృద్ధి సూచిక నిర్మితిలో వయోజన అక్షరాస్యత రేటుకు ఇవ్వబడిన కనిష్ఠ విలువ ఎంత ?
(a) 20 (b) 80 (c) 10 (d) 0

2. Which of the following is a component of physical quality of Life Index ?
ఈ క్రింది వానిలో ఏది భౌతిక మన్నిక జీవన సూచీలో ఒక భాగం ?
(a) Infant Mortality Rate
శిశు మరణాల రేటు
(b) Death Rate
మరణాల రేటు
(c) Birth Rate
జననాల రేటు
(d) Adult Death Rate
వయోజనుల మరణాల రేటు

3. In Telangana state 'Samagra Kutumba Survey' was conducted in the year
తెలంగాణ రాష్ట్రంలో 'సమగ్ర కుటుంబ సర్వే' చేపట్టిన సంవత్సరం ఏది ?
(a) 2015 (b) 2014 (c) 2016 (d) 2017

4. Which of the following occupies first position in merchandise exports from Telangana state during 2015-16 ?
క్రింది వానిలో ఏది, 2015-16 సంవత్సరంలో తెలంగాణా రాష్ట్ర వస్తు వారి ఎగుమతులలో మొదటి స్థానం పొందింది ?
(a) Organic chemicals
ఆర్గానిక్ రసాయనాలు
(b) Pharmaceutical products
ఔషధ ఉత్పత్తులు
(c) Electrical machinery
విద్యుత్ యంత్రాలు
(d) Salt
ఉప్పు

5. Who among the following advocated transfer of excess work force from agriculture to industry to achieve balanced growth ?
సంతులిత వృద్ధిని సాధించటానికి వ్యవసాయరంగంలో అదనంగా ఉన్న శ్రామిక శక్తిని పారిశ్రామిక రంగానికి తరలించాలని ఈ క్రింది వానిలో ఎవరు ప్రతిపాదించారు ?
(a) Nurkse
నర్క్సే
(b) Rodan
రోడాన్
(c) Arthur Lewis
ఆర్థర్ లెవిస్
(d) Paul Streeten
పాల్ స్ట్రీటెన్

6. Harschman is associated with which of the following ?
హర్ష్‌మన్ క్రింది వానిలో దేనితో సంబంధం కలిగి ఉన్నాడు ?
(a) Vicious circle
పేదరిక విషవలయం
(b) Big push
బిగ్ పుష్
(c) Modern economic growth
ఆధునిక ఆర్థిక వృద్ధి
(d) Forward and backward linkages
ముందు మరియు వెనుక అనుబంధాలు



CET-2017/SOC. SCIENCES/ECONOMICS – 15 /ET

7. Who among the following highlighted the importance of time element in choice techniques ?
ఈ క్రింది వారిలో ఎవరు ఉత్పత్తి పద్ధతుల ఎంపికలో కాల ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పారు ?
(a) A. K. Sen
ఎ.కె. సేన్
(b) Chenery
చెనరీ
(c) Libenstein
లైబెన్‌స్టీన్
(d) Galenson
గేలన్సన్

8. An organisation called 'Forest Survey of India' was established in the year
'ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా' అనే ఆర్గనైజేషన్ ఏ సంవత్సరంలో స్థాపించబడింది ?
(a) 1971 (b) 1991 (c) 1981 (d) 1961

9. Identify renewable resource from the following
ఈ క్రింది వానిలో పునరుత్పాదక వనరును గుర్తించుము.
(a) Solar energy
సౌర శక్తి
(b) Thermal energy
థర్మల్ విద్యుత్
(c) Coal
బొగ్గు
(d) Minerals
ఖనిజాలు

10. According to 2011 population census, death rate in India
2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో మరణాల రేటు
(a) 10.1 (b) 12.1 (c) 3.1 (d) 7.1

11. According to 2011 census, child sex ratio in India
2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో పిల్లలలో లింగ నిష్పత్తి
(a) 900 (b) 943 (c) 914 (d) 940

12. According to 2011 census, the proportion of population having 60 and above years of age in India
2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశ జనాభాలో, 60 మరియు అంత కంటే ఎక్కువ వయస్సు కలిగిన వారి శాతం
(a) 8.6% (b) 5.6% (c) 12.6% (d) 25.6%

13. In relation to the Indian economy, which of the following is not true ?
భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి, క్రింది వానిలో ఏది వాస్తవం కాదు ?
(a) Male literacy rate is more than female literacy rate
పురుషుల అక్షరాస్యతా రేటు స్త్రీల అక్షరాస్యతా రేటు కంటే ఎక్కువగా ఉంది
(b) Rural population is more than urban population
గ్రామీణ జనాభా, పట్టణ జనాభా కంటే ఎక్కువగా ఉంది
(c) Sex Ratio is favourable
స్త్రీ - పురుష నిష్పత్తి అనుకూలంగా ఉంది
(d) Sex Ratio is unfavourable
స్త్రీ - పురుష నిష్పత్తి ప్రతికూలంగా ఉంది



Scanned by CamScanner

14. In 2016-17, the share of service sector in India's GDP was around
2016-17లో భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో, సేవారంగం వాటా సుమారుగా
(a) 60% (b) 40% (c) 15% (d) 45%

15. In 2016-17 Kharif season, the Minimum support price of Grade – A paddy per quintal
2016-17 ఖరీఫ్ కాలంలో, క్వింటాల్ గ్రేడ్ – ఏ వరి ధాన్యం యొక్క కనీస మద్దతు ధర
(a) Rs. 1,710
(b) Rs. 1,510
(c) Rs 1,810
(d) Rs. 1,910

16. 'Sugamya Bharat Abhiyan' campaign is related to the empowerment of
సుగమ్య భారత్ అభియాన్ ప్రచారం ఎవరి సాధికారితకు సంబంధించింది ?
(a) Farmers
వ్యవసాయదారులు
(b) Children
పిల్లలు
(c) Earthquake victims
భూకంపం భాదితులు
(d) Persons with disability
అంగవైకల్యం ఉన్న వ్యక్తులు

17. According to 2001 census, the percentage of population engaged in service sector of India was around
2001 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశ సేవారంగంలో పని చేసే వారి శాతం సుమారుగా
(a) 38% (b) 44% (c) 25% (d) 60%

18. Universal Basic Income Scheme aims at
సార్వజనీన ప్రాథమిక ఆదాయ పథకం యొక్క లక్ష్యం
(a) Reducing Poverty
పేదరికాన్ని తగ్గించడం
(b) Reducing Government Expenditure
ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించటం
(c) Increasing tax revenue of government
ప్రభుత్వం యొక్క పన్ను రాబడి పెంచటం
(d) Increasing the income of government employees
ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయం పెంచటం



CET-2017/SOC. SCIENCES/ECONOMICS – 15 /ET

19. Which of the following is not a part of secondary sector ?
ఈ క్రింది వానిలో ఏది ద్వితీయ రంగంలో భాగం కాదు ?
(a) Mining and querying
గనులు మరియు తవ్వకాలు
(b) Gas and electricity
గ్యాస్ మరియు విద్యుత్
(c) Construction sector
నిర్మాణ రంగం
(d) Transport sector
రవాణా రంగం

20. According to Planning Commission estimates based on 68th round of NSSO data, the percentage of poverty in India in 2011-12 was around
నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్ యొక్క 68 వ రౌండ్ దత్తాంశం ఆధారంగా ప్రణాళికా సంఘం రూపొందించిన అంచనాల ప్రకారం 2011-12 లో భారతదేశంలో పేదరికం శాతం సుమారుగా
(a) 32% (b) 22% (c) 16% (d) 12%

21. 'National Mission for Sustainable Agriculture' was launched in
నేషనల్ మిషన్ ఫర్ సస్టెయినబుల్ ఎగ్రికల్చర్‌ను ఎప్పుడు ప్రారంభించారు ?
(a) 10th plan
పదవ ప్రణాళిక
(b) 9th plan
తొమ్మిదవ ప్రణాళిక
(c) 12th plan
పన్నెండవ ప్రణాళిక
(d) 6th plan
ఆరవ ప్రణాళిక

22. The aim of new Economic Policy, in practice, in India is to
భారతదేశంలో అమలు అవుతున్న నూతన ఆర్థిక విధానం యొక్క లక్ష్యం
(a) Increase the role of Public sector in economic activities
ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వరంగం యొక్క పాత్రను పెంచటం
(b) Increase the role of Private sector in economic activities
ఆర్థిక కార్యకలాపాలలో ప్రయివేటురంగం పాత్రను పెంచటం
(c) Reduce the role of Private sector in economic activities
ఆర్థిక కార్యకలాపాలలో ప్రయివేటురంగం పాత్రను తగ్గించటం
(d) Keep the role of Public sector constant in economic activities
ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వ రంగం యొక్క పాత్రను స్థిరంగా ఉంచటం

23. According to 2016-17 Economic Survey, in 2015-16, total food grains in Kharif season, in million tonnes, was around
2016-17 ఆర్థిక సర్వే ప్రకారం, 2015-16 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం ఆహార ధాన్యాలు, మిలియన్ టన్నులలో సుమారుగా
(a) 142 (b) 152 (c) 124 (d) 114



Scanned by CamScanner

24. Which of the following help the Government to implement Direct Benefit Transfer Scheme ?
ఈ క్రింది వానిలో ఏది ప్రత్యక్ష ప్రయోజన పథకం అమలులో ప్రభుత్వానికి సహాయపడుతుంది ?
   (a) Jan Dhan, Aadhaar, Mobile (JAM)
   జన్ ధన్, ఆధార్, మొబైల్
   (b) Swaccha Bharat, Aadhaar, Mobile (SWAM)
   స్వచ్ఛ భారత్, ఆధార్, మొబైల్
   (c) Start-up, Aadhaar, Mobile (SAM)
   స్టార్టప్, ఆధార్, మొబైల్
   (d) Make-in-India, Aadhaar, Mobile (MAM)
   మేక్ ఇన్ ఇండియా, ఆధార్, మొబైల్

25. In relation to New Agricultural Strategy, which of the following is true ?
నూతన వ్యవసాయక వ్యూహానికి సంబంధించి, క్రింది వానిలో ఏది వాస్తవం ?
   (a) New agricultural strategy is not size neutral
   నూతన వ్యవసాయక వ్యూహం కమతం పరిమాణంతో తటస్థంగా ఉండదు
   (b) New agricultural strategy is size neutral
   నూతన వ్యవసాయక వ్యూహం కమతం పరిమాణంతో తటస్థంగా ఉంటుంది
   (c) New agricultural strategy reduced income inequalities in rural areas
   నూతన వ్యవసాయక వ్యూహం గ్రామీణ ప్రాంతాలలో ఆదాయ అసమానతలను తగ్గించింది
   (d) New agricultural strategy is resource neutral
   నూతన వ్యవసాయక వ్యూహం వనరుల తటస్థతను కలిగి ఉంటుంది

26. 'National Institute of Agricultural Marketing' was set up in the year
'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎగ్రికల్చరల్ మార్కెటింగ్' నెలకొల్పబడిన సంవత్సరం
   (a) 1968   (b) 1978   (c) 1988   (d) 1998

27. Which of the following is a food based safety net ?
ఈ క్రింది వానిలో ఏది ఆహార ఆధారిత రక్షిత పథకం ?
   (a) Public Distribution system
   ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ
   (b) Jawahar Rojgar Yojana
   జవహర్ రోజ్‌గార్ యోజన
   (c) Stand up India scheme
   స్టాండప్ ఇండియా పథకం
   (d) Hire India Scheme
   హైర్ ఇండియా పథకం





28. With base year 2004-05, the index of industrial production in India in 2014-15 was around
2004-05 ఆధార సంవత్సరంగా, భారతదేశంలో 2014-15 సంవత్సరాలలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ సుమారుగా
   (a) 196   (b) 186   (c) 167   (d) 177

29. Annual growth rate of industry in India in 2015-16 was around
2015-16 సంవత్సరంలో, భారతదేశంలో సంవత్సరిక పారిశ్రామిక వృద్ధిరేటు సుమారుగా
   (a) 6%   (b) 8%   (c) 3%   (d) 10%

30. How many industries were placed in Schedule – B of 1956 Industrial Policy Resolution ?
1956 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం, షెడ్యూల్ – బి లో ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి ?
   (a) 17   (b) 20   (c) 6   (d) 12

31. According to 1991 Industrial Policy Resolution, industrial licensing was compulsory for how many industries ?
1991 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం, ఎన్ని పరిశ్రమలకు పారిశ్రామిక లైసెన్సింగ్ తప్పనిసరి ?
   (a) 10   (b) 14   (c) 18   (d) 8

32. Make -in-India Programme was launched in the year
ఏ సంవత్సరంలో మేక్ ఇన్ ఇండియా పథకం ప్రారంభించబడింది ?
   (a) 2012   (b) 2014   (c) 2016   (d) 2017

33. Start-up India initiative aims at
స్టార్టప్ ఇండియా పథకం లక్ష్యం
   (a) Curbing black Money
   నల్ల ద్రవ్యాన్ని అరికట్టడం
   (b) Curbing corruption
   లంచగొండితనాన్ని అరికట్టడం
   (c) Generating employment in large scale
   పెద్ద మొత్తంలో ఉపాధి కల్పించటం
   (d) Inflation control
   ద్రవ్యోల్బణ నియంత్రణ



Scanned by CamScanner

34. MRTP Act was replaced with
MRTP చట్టం స్థానంలో ప్రవేశపెట్టబడినది ఏది ?
(a) Competition Commission of India Act
కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా చట్టం
(b) Disinvestment Act
పెట్టుబడి ఉపసంహరణ చట్టం
(c) Foreign Exchange Management Act
విదేశీ మారక నిర్వహణ చట్టం
(d) Banking Reforms Act
బ్యాంకింగ్ సంస్కరణల చట్టం

35. The growth rate of Gross State Domestic Product of Telangana in 2016-17 at constant (2011-12) prices was
2016-17 సంవత్సరంలో తెలంగాణా స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి వృద్ధి రేటు, 2011-12 స్థిర ధరలలో ఎంత ఉంది ?
(a) 12.1%  (b) 8.1%  (c) 10.1%  (d) 18.1%

36. The production of food grains in Telangana in the year 2014-15 was around
2014-15 సంవత్సరంలో తెలంగాణాలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సుమారుగా ఎంత ఉంది ?
(a) 72 Lakh tonnes
72 లక్షల టన్నులు
(b) 72 Million tonnes
72 మిలియన్ టన్నులు
(c) 82 Lakh tonnes
82 లక్షల టన్నులు
(d) 107 Lakh tonnes
107 లక్షల టన్నులు

37. In the year 2015-16, 28 percent of total workers in Telangana state are employed in
2015-16 సంవత్సరంలో తెలంగాణా రాష్ట్రంలోని మొత్తం శ్రామికులలో 28 శాతం ఏ రంగంలో పనిచేశారు ?
(a) Primary Sector
ప్రాథమిక రంగం
(b) Secondary Sector
ద్వితీయ రంగం
(c) Manufacturing Sector
తయారీ రంగం
(d) Services Sector
సేవల రంగం

38. In the year 2015-16, the unemployment rate in Telangana state was
2015-16 సంవత్సరంలో. తెలంగాణా రాష్ట్రంలో నిరుద్యోగితా రేటు ఎంత ఉంది ?
(a) 58.1%  (b) 2.7%  (c) 7.2%  (d) 27%





39. In the year 2015-16, the percentage of land under non-agricultural uses in Telangana state was
2015-16 సంవత్సరంలో తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయేతర ఉపయోగాల క్రింద ఉన్న భూమి శాతం ఎంత ?
(a) 37%  (b) 14%  (c) 2.7%  (d) 8%

40. In the year 2015-16, the main source of irrigation in Telangana state was
2015-16 సంవత్సరంలో తెలంగాణా రాష్ట్రంలో సాగు నీటికి ప్రధాన ఆధారం ఏది ?
(a) Canals
కాలువలు
(b) Tube wells
గొట్టపు బావులు
(c) Tanks
చెరువులు
(d) Traditional wells
సంప్రదాయ బావులు

41. Which of the following is related to Micro economics ?
ఈ క్రింది వానిలో సూక్ష్మ అర్థశాస్త్రానికి సంబంధించింది ఏది ?
(a) Aggregate demand
సమిష్టి డిమాండ్
(b) Unemployment
నిరుద్యోగిత
(c) Equilibrium of a consumer
ఒక వినియోగదారుని సమతౌల్యం
(d) Equilibrium of an economy
ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క సమతౌల్యం

42. Normative economics deals with which of the following ?
ప్రతిపాదనాత్మక అర్థశాస్త్రం క్రింది వానిలో దేనికి సంబంధించింది ?
(a) Value Judgements
విలువ తీర్పులు
(b) Mere description of a problem
సమస్యను కేవలం వర్ణించటం
(c) Analysis of universal facts
సార్వజనీన సత్యాల విశ్లేషణ
(d) Analysis of individual actions
వైయక్తిక చర్యల విశ్లేషణ

43. Identify the dynamic economic function from the following
ఈ క్రింది వానిలో చలన ఆర్థిక ఫలంను గుర్తించండి
(a) $D_t = f(P_t)$
ప్రస్తుత కాలపు డిమాండ్ ప్రస్తుత ధరపై ఆధారపడుతుంది
(b) $S_t = f(P_t)$
ప్రస్తుత కాలపు సప్లయ్ ప్రస్తుత ధరపై ఆధారపడుతుంది
(c) $D_{t-1} = f(P_{t-1})$
గత కాలపు డిమాండ్ గత కాలపు ధరపై ఆధారపడుతుంది
(d) $S_t = f(P_{t-1})$
ప్రస్తుత కాలపు సప్లయ్ గత కాలపు ధరపై ఆధారపడుతుంది



Scanned by CamScanner

**44.** Which of the following is true in relation to deductive method ?
నిగమన పద్ధతికి సంబంధించి ఈ క్రింది వానిలో ఏది వాస్తవం ?
(a) It is based on assumptions
అది ప్రమేయాల పై ఆధారపడుతుంది
(b) It is historical method
అది చారిత్రక పద్ధతి
(c) It is empirical method
అది అనుభవ ప్రధాన పద్ధతి
(d) It is based on laboratory experiments
అది ప్రయోగశాలలో పరిశోధనల పై ఆధారపడుతుంది

**45.** Law of diminishing marginal utility indicates
క్షీణోపాంత ప్రయోజన సూత్రం దేనిని సూచిస్తుంది ?
(a) Equilibrium of a consumer
ఒక వినియోగదారుని సమతౌల్యం
(b) Pattern of change in total and marginal utility
మొత్తం మరియు ఉపాంత ప్రయోజనంలో వచ్చే మార్పు తీరుతెన్నులు
(c) Producer behaviour
ఉత్పత్తిదారుని ప్రవర్తన
(d) Pattern of change in total and marginal product
మొత్తం మరియు ఉపాంత ఉత్పత్తిలో వచ్చే మార్పు తీరుతెన్నులు

**46.** In relation to equi-marginal utility, the budget constraint is
సమోపాంత ప్రయోజన సూత్రానికి సంబంధించి, బడ్జెట్ నిబంధన
(a) Price of a commodity less than utility from a commodity
ఒక వస్తువు ధర ఆ వస్తువు నుండి పొందే ప్రయోజనం కంటే తక్కువగా ఉండడం
(b) Marginal utility of money less than one (1)
ద్రవ్య ఉపాంత ప్రయోజనం ఒక్కటి (1) కంటే తక్కువగా ఉండటం
(c) Marginal utility of money is equal to one (1)
ద్రవ్య ఉపాంత ప్రయోజనం ఒక్కటి (1) కి సమానంగా ఉండటం
(d) Expenditure of a consumer is equal to income of a consumer
వినియోగదారుని యొక్క వ్యయం, వినియోగదారుని ఆదాయానికి సమానంగా ఉండటం





**47.** When indifference curves are 'L' shaped, then the Marginal Rate of substitution is
ఉదాసీనతా వక్రరేఖలు 'L' ఆకారంలో ఉన్నప్పుడు, ప్రతిస్థాపన ఉపాంత రేటు
(a) Increases
పెరుగుతుంది
(b) Diminishes
క్షీణిస్తుంది
(c) Infinite
అనంతంగా ఉంటుంది
(d) Zero
శూన్యంగా ఉంటుంది

**48.** Backward bending income consumption curve indicates that
వెనుకకు వాలి ఉండే ఆదాయ వినియోగ రేఖ దేనిని సూచిస్తుంది ?
(a) X commodity is superior and Y commodity is inferior
X వస్తువు మేలురకం మరియు Y వస్తువు నాసిరకం
(b) X commodity is inferior and Y commodity is normal
X వస్తువు నాసిరకం మరియు Y వస్తువు సాధారణమైనది
(c) X commodity is neutral and Y is luxury
X వస్తువు తటస్థమైనది మరియు Y వస్తువు విలాసవంతమైనది
(d) X commodity is superior and Y commodity is neutral
X వస్తువు మేలురకం మరియు Y వస్తువు తటస్థమైనది

**49.** Water-diamond paradox is also known as
నీళ్ళు – వజ్రాల వైపరీత్యానికి ఇంకొక పేరు ఏది ?
(a) Giffen Paradox
గిఫెన్ వైపరీత్యం
(b) Veblen Paradox
వెబ్లన్ వైపరీత్యం
(c) Paradox of Value
విలువ వైపరీత్యం
(d) Paradox of Welfare
సంక్షేమ వైపరీత్యం

**50.** The excess of equilibrium price over and above the supply price is called
సప్లయ్ ధర కంటే అధికంగా ఉన్న సమతౌల్య ధరను ఏమంటారు ?
(a) Producer's surplus
ఉత్పత్తిదారుని యొక్క మిగులు
(b) Consumer's surplus
వినియోగదారుని మిగులు
(c) Consumer's loss
వినియోగదారుని నష్టం
(d) Producer's loss
ఉత్పత్తిదారుని యొక్క నష్టం



Scanned by CamScanner

51. The demand for a commodity at price zero is called
'0' (శూన్యం) ధర వద్ద ఒక వస్తువుకు ఉండే డిమాండ్‌ను ఏమంటారు ?
(a) Induced demand
ప్రేరిత డిమాండ్
(b) Market demand
మార్కెట్ డిమాండ్
(c) Autonomous demand
స్వయం ప్రేరిత డిమాండ్
(d) Marginal demand
ఉపాంత డిమాండ్

52. Which of the following is not a criterion of good forecasting method ?
ఈ క్రింది వానిలో ఏది మంచి భవిష్యత్ అంచనా పద్ధతికి ఉండవలసిన నియమం కాదు ?
(a) Complexity
సంక్లిష్టంగా ఉండటం
(b) Simplicity
సులభంగా ఉండటం
(c) Accuracy
యదార్థత
(d) Economy
మిత వ్యయం

53. The shape of income demand curve incase of unitary income elasticity of demand is
ఆదాయ డిమాండ్ ఏకత్వ వ్యాకోచాన్ని కలిగి ఉన్నప్పుడు
(a) Parallel to 'x' axis
'x' అక్షానికి సమాంతరం
(b) Parallel to 'y' axis
'y' అక్షానికి సమాంతరం
(c) Convex to the origin
మూలానికి కుంభాకారం
(d) 45° line
45° రేఖ

54. In relation to production possibility curve, full employment level is indicated by the
ఉత్పత్తి అవకాశాల రేఖకు సంబంధించి, క్రింది వానిలో ఏది సంపూర్ణోద్యోగితను సూచిస్తుంది ?
(a) Points below the production possibility curve
ఉత్పత్తి అవకాశాల రేఖకు దిగువన ఉన్న బిందువులు
(b) Points above the production possibility curve
ఉత్పత్తి అవకాశాల రేఖకు ఎగువన ఉన్న బిందువులు
(c) Points on the production possibility curve
ఉత్పత్తి అవకాశాల రేఖ మీద ఉండే బిందువులు
(d) Points at the origin
మూలం వద్ద ఉండే బిందువులు



CET-2017/SOC. SCIENCES/ECONOMICS – 15 /ET

55. Macro economics deals with which of the following ?
స్థూల అర్థశాస్త్రం క్రింది వానిలో దేనితో సంబంధం కలిగి ఉంటుంది ?
(a) Theory of inflation
ద్రవ్యోల్బణ సిద్ధాంతం
(b) Theory of consumer behaviour
వినియోగదారుని ప్రవర్తన సిద్ధాంతం
(c) Producer behaviour
ఉత్పత్తిదారుని ప్రవర్తన
(d) Factor pricing
ఉత్పత్తి కారకాల ధర నిర్ణయం

56. Which of the following is a character of inductive economic analysis ?
ఈ క్రింది వాటిలో ఏది ఆగమన ఆర్థిక విశ్లేషణ యొక్క ఒక లక్షణం ?
(a) Problem identification
సమస్యను గుర్తించటం
(b) No collection of data
దత్తాంశ సేకరణ జరుపకపోవటం
(c) No testing of hypothesis
పరికల్పనను పరీక్షించక పోవటం
(d) Economic analysis starts with generalisations
సామాన్యీకరణాలతో ఆర్థిక విశ్లేషణ మొదలు కావటం

57. Slope of demand curve indicates
డిమాండ్ రేఖ యొక్క వాలు దీనిని సూచిస్తుంది
(a) Average demand
సగటు డిమాండ్
(b) Market demand
మార్కెట్ డిమాండ్
(c) Induced demand
ప్రేరిత డిమాండ్
(d) Individual demand
వైయక్తిక డిమాండ్

58. In indifference curve diagram, the ratio between change on 'y' axis and change on 'x' axis indicates
ఉదాసీనతా వక్రరేఖాపటంలో, 'y' అక్షం మీద మార్పుకు మరియు 'x' అక్షం మీద మార్పుకు మధ్య ఉన్న నిష్పత్తి దేనిని సూచిస్తుంది ?
(a) Marginal production ratio
ఉపాంత ఉత్పత్తి నిష్పత్తి
(b) Income elasticity
ఆదాయ వ్యాకోచత్వం
(c) Marginal rate of technical substitution
సాంకేతిక ప్రతిస్థాపన ఉపాంత రేటు
(d) Marginal rate of substitution
ప్రతిస్థాపన ఉపాంత రేటు



Scanned by CamScanner

59. Slope of demand curve is 5, original demand is 100 units and original price is Rs. 50. The value of price elasticity of demand is
డిమాండ్ రేఖవాలు విలువ 5, ప్రారంభ డిమాండ్ 100 యూనిట్లు, ప్రారంభ ధర 50 రూపాయలుగా ఉంటే ధర డిమాండ్ వ్యాకోచత్వం విలువ ఎంత ?
(a) 5.5 (b) 2.5 (c) 10.5 (d) 4.5

60. Engel curve related to luxury commodities
విలాస వస్తువులకు సంబంధించిన ఏంజిల్ వక్రరేఖ
(a) Slopes downward
క్రిందకి వాలి ఉంటుంది
(b) Slopes upward
పైకి వాలి వుంటుంది
(c) Parallel to 'x' axis
'x' అక్షానికి సమాంతరంగా ఉంటుంది
(d) Parallel to 'y' axis
'y' అక్షానికి సమాంతరంగా ఉంటుంది

61. In Cobb-Douglas Production function $\alpha$ and $\beta$ together indicates
కాబ్ – డగ్లస్ ఉత్పత్తి ఫలంలో $\alpha$ మరియు $\beta$ రెండు కలిసి దేనిని సూచిస్తాయి ?
(a) Factor prices
కారకాల ధరలు
(b) Marginal factor productivity
ఉపాంత కారక ఉత్పాదకత
(c) Returns to scale
తరహానుసరించిన ప్రతిఫలాలు
(d) Average productivity
సగటు ఉత్పాదకత

62. Which of the following is true in relation to Isoproduct curves ?
సమోత్పత్తి రేఖలకు సంబంధించి, క్రింది వానిలో ఏది వాస్తవం ?
(a) Isoproduct curves are convex to the origin
సమోత్పత్తి రేఖలు మూలానికి కుంభాకారంగా ఉంటాయి
(b) Isoproduct curves are not convex to the origin
సమోత్పత్తి రేఖలు మూలానికి కుంభాకారంగా ఉండవు
(c) Isoproduct curves are parallel to 'x' axis
సమోత్పత్తి రేఖలు 'x' అక్షానికి సమాంతరంగా ఉంటాయి
(d) Isoproduct curves are parallel to 'y' axis
సమోత్పత్తి రేఖలు 'y' అక్షానికి సమాంతరంగా ఉంటాయి

63. Least-cost input combination can be identified with the help of which of the following ?
క్రింది వానిలో దేని సహాయంతో కనిష్ఠ వ్యయ ఉత్పాదక సముదాయాన్ని గుర్తించవచ్చు ?
(a) Demand Analysis
డిమాండ్ విశ్లేషణ
(b) Cardinal Analysis
కార్డినల్ విశ్లేషణ
(c) Ordinal Analysis
ఆర్డినల్ విశ్లేషణ
(d) Isoquant Analysis
సమోత్పత్తి విశ్లేషణ



CET-2017/SOC. SCIENCES/ECONOMICS – 15 /ET

64. Total cost is Rs. 1,000, total output is 100 units, Average variable cost is Rs. 8. Total fixed cost is
మొత్తం వ్యయం 1,000 రూపాయలు మొత్తం ఉత్పత్తి 100 యూనిట్‌లు,సగటు చర వ్యయం 8 రూపాయలుగా ఉంటే మొత్తం స్థిర వ్యయం ఎంత ?
(a) Rs. 1,800 (b) Rs. 1,000 (c) Rs. 200 (d) Rs. 2

65. If the actual output is less than break-even level, then
వాస్తవ ఉత్పత్తి బ్రేక్ – ఈవెన్ స్థాయి కంటే తక్కువగా ఉన్నట్లయితే
(a) Profit is negative
లాభం ఋణాత్మకంగా ఉంటుంది
(b) Profit is positive
లాభం ధనాత్మకంగా ఉంటుంది
(c) Total cost less than total revenue
మొత్తం వ్యయం, మొత్తం రాబడి కంటే తక్కువగా ఉంటుంది
(d) Profit curve lies above the 'x' axis
లాభాల రేఖ 'x' అక్షం పైన ఉంటుంది

66. Total revenue from 5 units of output is Rs. 100 and total revenue from 6 units of output is Rs. 120. Marginal revenue from 6th unit of output is
5 యూనిట్ల ఉత్పత్తి నుండి మొత్తం రాబడి 100 రూపాయలు మరియు 6 యూనిట్ల ఉత్పత్తి నుండి మొత్తం రాబడి 120 రూపాయలుగా ఉండే 6 వ యూనిట్ ఉత్పత్తి నుండి ఉపాంత రాబడి
(a) Rs. 100 (b) Rs. 120 (c) Rs. 220 (d) Rs. 20

67. Normal profit means
సామాన్య లాభం అనగా
(a) Gross profit
స్థూల లాభం
(b) Minimum reward of entrepreneur
ఉద్యమదారుని కనీస ప్రతిఫలం
(c) Maximum reward of entrepreneur
ఉద్యమదారుని గరిష్ఠ ప్రతిఫలం
(d) Maximum profit
గరిష్ఠలాభం



Scanned by CamScanner

68. In case of perishable goods, the market period supply curve is
నశ్వర వస్తువుల విషయంలో, మార్కెట్ కాలపు సప్లయ్ రేఖ

(a) Parallel to 'y' axis
'y' అక్షానికి సమాంతరంగా ఉంటుంది

(b) Parallel to 'x' axis
'x' అక్షానికి సమాంతరంగా ఉంటుంది

(c) Convex to the origin
మూలానికి కుంభాకారంగా ఉంటుంది

(d) Concave to the origin
మూలానికి పుటాకారంగా ఉంటుంది

69. In relation to perfect competition, which of the following is not true ?
సంపూర్ణ పోటీకి సంబంధించి, క్రింది వానిలో ఏది వాస్తవం కాదు ?

(a) Firm is a price taker
పరిశ్రమలో నిర్ణయిస్తున్న ధరను సంస్థ అంగీకరిస్తుంది

(b) Homogeneous products
సజాతీయ మైన వస్తువులుంటాయి

(c) Firm is a price maker
సంస్థ ధరను నిర్ణయిస్తుంది

(d) Absence of selling costs
అమ్మకపు వ్యయాలు ఉండవు

70. In which of the following markets, we come across market share curve ?
ఈ క్రింది ఏ మార్కెట్‌లో మనకు మార్కెట్ వాటా రేఖ తటస్థపడుతుంది ?

(a) Perfect competition
సంపూర్ణ పోటీ

(b) Monopoly
ఏకస్వామ్యం

(c) Bilateral Monopoly
ద్విపాక్షిక ఏకస్వామ్యం

(d) Monopolistic competition
ఏకస్వామ్యపు పోటీ

71. There is discontinuity in marginal revenue curve in which of the following market ?
ఈ క్రింది ఏ మార్కెట్‌లో ఉపాంత రాబడి రేఖ విచ్ఛిన్నంగా ఉంటుంది ?

(a) Duopoly
ద్విదాధిపత్యం

(b) Oligopoly
పరిమితస్వామ్యం

(c) Monopoly
ఏకస్వామ్యం

(d) Bilateral monopoly
ద్విపాక్షిక ఏకస్వామ్యం





72. In relation to monopoly, at the point of equilibrium
ఏకస్వామ్యానికి సంబంధించి, సమతౌల్య బిందువు వద్ద

(a) Price = Marginal Revenue
ధర = ఉపాంత రాబడిగా ఉంటుంది

(b) Marginal cost = Marginal Revenue
ఉపాంత వ్యయం = ఉపాంత రాబడిగా ఉంటుంది

(c) Price = Marginal Cost
ధర = ఉపాంత వ్యయంగా ఉంటుంది

(d) Average Revenue = Marginal Revenue
సగటు రాబడి = ఉపాంత రాబడిగా ఉంటుంది

73. Which of the following is not a component of loanable funds supply ?
ఈ క్రింది వానిలో ఏది ఋణాత్మక నిధుల సప్లయ్‌లో ఒక భాగం కాదు

(a) Saving
పొదుపు

(b) Dishoarding
వృథా నగదు నిల్వలను బయటకు తీయటం

(c) Bank credit
బ్యాంకు పరపతి

(d) Hoarding
వృథా నగదు నిల్వలుగా డబ్బును దాచుకోవడం

74. According to Ricardo's theory of rent
రికార్డో బాటక సిద్ధాంతం ప్రకారం

(a) Price of corn is a function of rent
ధాన్యం ధర బాటకం పై ఆధారపడి ఉంటుంది

(b) Man made factors of production also earn rent
మానవ నిర్మితమైన ఉత్పత్తి సాధనాలు కూడ భాటకం ఆర్జిస్తాయి

(c) Marginal land also earn rent
ఉపాంత భూమి కూడ భాటకం ఆర్జిస్తుంది

(d) Rent is a function of price of corn
భాటకం ధాన్యం ధర పై ఆధారపడి ఉంటుంది

75. Price is Rs. 10, Total variable cost is Rs. 1,000 and total output is 200 units. The quasi-rent per unit is
ధర 10 రూపాయలు, మొత్తం చర వ్యయం 1,000 రూపాయలు మరియు మొత్తం ఉత్పత్తి 200 యూనిట్లుగా ఉంటే ఒక్కొక్క యూనిట్ కృత్రిమ భాటకం ఎంత ?

(a) Rs. 5 (b) Rs. 10 (c) Rs. 15 (d) Rs. 100



Scanned by CamScanner

76. According to whom non-insurable risks are the source of earning profit ?
ఎవరి ప్రకారం బీమా చెయ్యటానికి వీలులేని నష్టభయాలు లాభార్జనకు ఆధారం ?

(a) J. B. Clark
జె.బి. క్లార్క్

(b) J. Schumpeter
జె. షుంపీటర్

(c) Frank Knight
ఫ్రాంక్ నైట్

(d) J. N. Keynes
జె. ఎన్. కీన్స్

77. Which of the following is not a macro economic variable ?
ఈ క్రింది వానిలో ఏది స్థూల ఆర్థిక చలాంకం కాదు ?

(a) Aggregate consumption
సమిష్టి వినియోగం

(b) Aggregate saving
సమిష్టి పొదుపు

(c) Individual saving
వైయక్తిక పొదుపు

(d) Investment in the economy as a whole
ఆర్థిక వ్యవస్థ మొత్తంలో జరిగే పెట్టుబడి

78. Real national income is also called as
వాస్తవిక జాతీయాదాయాన్ని వేరొక విధంగా ఏమని పిలుస్తారు ?

(a) National income at constant prices
స్థిర ధరలలో జాతీయాదాయం

(b) National income at present prices
ప్రస్తుత ధరలలో జాతీయాదాయం

(c) National income at future prices
భవిష్యత్ ధరలలో జాతీయాదాయం

(d) National income at market prices
మార్కెట్ ధరలలో జాతీయాదాయం

79. Gross National Product at market prices is Rs. 1,000, depreciation is 10% . Net National Product at market prices is
మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి 1,000 రూపాయలు తరుగుదల 10 శాతంగా ఉంటే మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి

(a) Rs. 800 (b) Rs. 100 (c) Rs. 900 (d) Rs. 1,000





80. Disposable income Rs. 1,000 and direct taxes Rs. 200. Personal income is
వ్యయార్హ ఆదాయం 1,000 రూపాయలు మరియు ప్రత్యక్ష పన్నులు 200 రూపాయలుగా ఉంటే వైయక్తిక ఆదాయం ఎంత ?

(a) Rs. 1,000 (b) Rs. 1,100 (c) Rs. 1,200 (d) Rs. 800

81. Which of the following is not an assumption of classical employment theory ?
ఈ క్రింది వానిలో ఏది సాంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతం యొక్క ప్రమేయం కాదు

(a) Wage and prices are flexible
వేతనం – ధరలు సరళత్వం కలిగి ఉంటాయి

(b) Wage and prices are rigid
వేతనం – ధరలు దృఢత్వం కలిగి ఉంటాయి

(c) Automatic adjustment mechanism
స్వయంచాలక సర్దుబాటు ఉంటుంది

(d) Full employment in the long-run
దీర్ఘ కాలంలో సంపూర్ణోద్యోగిత ఉంటుంది

82. Aggregate supply price indicates
సమిష్టి సప్లయ్ ధర దేనిని సూచిస్తుంది ?

(a) Minimum sale proceeds
కనీస అమ్మకాల రాబడి

(b) Maximum sale proceeds
గరిష్ఠ అమ్మకాల రాబడి

(c) Minimum profit
కనీస లాభం

(d) Actual sale proceeds
వాస్తవ అమ్మకాల రాబడి

83. In relation to Keynesian consumption function, which of the following is true ?
కేన్స్ యొక్క వినియోగ ఫలంకు సంబంధించి, క్రింది వానిలో ఏది వాస్తవం ?

(a) It is applicable in the long-run
ఇది దీర్ఘ కాలానికి సంబంధించింది

(b) Marginal propensity to consume increases
ఉపాంత వినియోగ ప్రవృత్తి పెరుగుతుంది

(c) Marginal propensity to consume remains constant
ఉపాంత వినియోగ ప్రవృత్తి స్థిరంగా ఉంటుంది

(d) It is applicable in the short-run
ఇది స్వల్ప కాలానికి సంబంధించింది

84. Income is Rs. 1,000 and consumption is Rs. 700. Average propensity to consume is
ఆదాయం 1,000 రూపాయలు మరియు వినియోగం 700 రూపాయలుగా ఉంటే సగటు వినియోగ ప్రవృత్తి ఎంత ?

(a) 70% (b) 80% (c) 60% (d) 100%



Scanned by CamScanner

85. Which of the following indicates the ratio between change in demand for capital goods as a result of change in demand for consumer goods ?
క్రింది వానిలో ఏది వినియోగ వస్తువుల డిమాండ్‌లో మార్పు వలన మూల ధన వస్తువుల డిమాండ్‌లో కలిగే మార్పు మధ్య ఉన్న నిష్పత్తిని సూచిస్తుంది ?

(a) Investment multiplier
పెట్టుబడి గుణకం

(b) Employment multiplier
ఉద్యోగితా గుణకం

(c) Accelerator
వేగోత్కరణం

(d) Saving paradox
పొదుపు వైపరీత్యం

86. Change in income is Rs. 100 crore and marginal propensity to consume is 0.80. Change in investment is
ఆదాయంలో మార్పు 100 కోట్ల రూపాయలు మరియు ఉపాంత వినియోగ ప్రవృత్తి 0.80 గా ఉంటే పెట్టుబడిలో మార్పు ఎంత ?

(a) Rs. 10 crore

(b) Rs. 20 crore

(c) Rs. 100 crore

(d) Rs. 120 crore

87. Which of the following is most liquid ?
క్రింది వానిలో ఏది అత్యధిక ద్రవ్యత్వం కలిగి ఉంటుంది ?

(a) Time deposit
కాల వ్యవధి డిపాజిట్

(b) Saving deposit
పొదుపు డిపాజిట్

(c) Demand deposit
డిమాండ్ డిపాజిట్

(d) Currency notes
కరెన్సీ నోట్లు

88. Which of the following is not an assumption of Fisher's quantity theory of money ?
ఈ క్రింది వానిలో ఏది ఫిషర్ ద్రవ్య రాశి సిద్ధాంతం యొక్క ప్రమేయం కాదు ?

(a) Money acts as medium of exchange
ద్రవ్యం వినిమయ మాధ్యమంగా పనిచేస్తుంది

(b) Money acts as store of value
ద్రవ్య విలువ నిధిగా పనిచేస్తుంది

(c) Total transactions remains constant
మొత్తం వ్యాపార వ్యవహారాలు స్థిరంగా ఉంటాయి

(d) There is full employment
సంపూర్ణోద్యోగిత ఉంటుంది





89. If the value of money 2, general price level is
ద్రవ్యం విలువ 2 అయితే, సాధారణ ధరల స్థాయి

(a) $1/10$

(b) $1/4$

(c) $1/2$

(d) $1/5$

90. There is inverse relationship between rate of interest and which of the following ?
వడ్డీ రేటు కు మరియు క్రింది వానిలో దేనికి మధ్య విలోమ సంబంధం ఉంటుంది ?

(a) Transaction demand for money
వ్యాపార వ్యవహారాల ద్రవ్య డిమాండ్

(b) Speculative demand for money
అంచనా వ్యాపార ద్రవ్య డిమాండ్

(c) Precautionary demand for money
ముందు జాగ్రత్త కోసం ద్రవ్య డిమాండ్

(d) Demand for money for emergency purposes
అత్యవసర అవసరాల కోసం ఉండే ద్రవ్య డిమాండ్

91. In which phase of business cycle, the economic activity reaches to the lowest level ?
వ్యాపార చక్రం యొక్క ఏ దశలో, ఆర్థిక కార్యకలాపా అతి కనిష్ఠ స్థాయికి చేరతాయి ?

(a) Prosperity phase
సౌభాగ్య దశ

(b) Recession phase
తిరోగమన దశ

(c) Recovery phase
పునరుజ్జీవన దశ

(d) Economic depression phase
ఆర్థిక మాంద్యం దశ

92. Which of the following is not a cause of inflation ?
ఈ క్రింది వానిలో ఏది ద్రవ్యోల్బణానికి కారణం కాదు ?

(a) Rise in disposable income
వ్యయార్హ ఆదాయంలో పెరుగుదల

(b) Increase in public expenditure
ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల

(c) Phenomenal rise in agricultural output
పెద్ద మొత్తంలో వ్యవసాయోత్పత్తి పెరగటం

(d) Increase in money supply
ద్రవ్య సప్లయ్‌లో పెరుగుదల



Scanned by CamScanner

93. During inflation, which section of the population will get benefit ?
ద్రవ్యోల్బణ కాలంలో జనాభాలోని ఏ తరగతి ప్రజలు లబ్ధి పొందుతారు ?

(a) Debtors
ఋణగ్రహీతలు

(b) Creditors
ఋణదాతలు

(c) Fixed income sections
స్థిర ఆదాయ తరగతి ప్రజలు

(d) Fixed wage earners
స్థిరమైన స్థాయిలో వేతనాలు పొందేవారు

94. Which of the following is not a function of Reserve Bank of India ?
క్రింది వానిలో ఏది రిజర్వ్ బ్యాంకు యొక్క విధి కాదు ?

(a) Issue of currency
కరెన్సీ జారీ చేయడం

(b) Banker to commercial banks
వాణిజ్య బ్యాంకులకు బ్యాంకర్‌గా పనిచేయటం

(c) Banker to the government
ప్రభుత్వానికి బ్యాంకరుగా పనిచేయటం

(d) Advancing loans to individuals
వ్యక్తులకు ఋణాలు ఇవ్వటం

95. Primary deposit Rs. 1,000 and cash reserve ratio is 5%. The total volume of credit created by the banking sector is
ప్రాథమిక డిపాజిట్ 1,000 రూపాయలు మరియు నగదు నిల్వల నిష్పత్తి 5% గా ఉంటే బ్యాంకింగ్ వ్యవస్థ సృష్టించే మొత్తం పరపతి ఎంత ?

(a) Rs. 5,000 (b) Rs. 20,000 (c) Rs. 10,000 (d) Rs. 2,000

96. Identify qualitative credit control tool from the following.
క్రింది వానిలో గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాన్ని గుర్తించుము

(a) Statutory liquidity ratio
చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి

(b) Open market operations
బహిరంగ మార్కెట్ చర్యలు

(c) Moral suasion
నైతికోద్బోధ

(d) Bank rate policy
బ్యాంకు రేటు విధానం





97. Which of the following aims at controlling the volume of credit availability in the economy ?
క్రింది వానిలో ఏది, ఆర్థిక వ్యవస్థలో అందుబాటులో ఉండే పరపతి పరిమాణాన్ని నియంత్రిస్తుంది ?

(a) Re-discount rate policy of Reserve Bank of India
రిజర్వ్ బ్యాంకు యొక్క రీ-డిస్కౌంట్ రేటు విధానం

(b) Rationing Policy
రేషనింగ్ విధానం

(c) Fixing margins
మార్జిన్లను నిర్ణయించటం

(d) Restrictions on consumers' credit
వినియోగదారులకు ఇచ్చే పరపతి పై ఆంక్షలు

98. Identify Asia's first Stock Exchange from the following
క్రింది వానిలో నుండి ఆసియాలో మొట్టమొదటి స్టాక్ ఎక్ఛేంజ్‌ను గుర్తించండి

(a) Tokyo Stock Exchange
టొకియో స్టాక్ ఎక్ఛేంజ్

(b) Seoul Stock Exchange
సియోల్ స్టాక్ ఎక్ఛేంజ్

(c) Singapore Stock Exchange
సింగపూర్ స్టాక్ ఎక్ఛేంజ్

(d) Bombay Stock Exchange
బొంబాయి స్టాక్ ఎక్ఛేంజ్

99. SEBI was given statutory recognition on the recommendations of which of the following Committee
క్రింది వానిలో ఏ కమిటీ ప్రతిపాదనల ఆధారంగా సెబి (SEBI) కి చట్టబద్ధ గుర్తింపు ఇవ్వటం జరిగింది ?

(a) Rangarajan Committee
రంగరాజన్ కమిటీ

(b) Raghavan Committee
రాఘవన్ కమిటీ

(c) Narasimham Committee
నరసింహమ్ కమిటీ

(d) Ratan Tata Committee
రతన్ టాటా కమిటీ

100. National Insurance Company was established in the year
నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీని స్థాపించిన సంవత్సరం

(a) 1875 (b) 1906 (c) 1992 (d) 1956

---



Scanned by CamScanner